సాయిబాబా ఆలయ ఈవో బాధ్యతల స్వీకరణ

ఆలయ ఈవోగా బాధ్యతలు తీసుకుంటున్న అనూష

కోరుట్ల, నవంబర్ 7: పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవాలయం కార్యనిర్వహణాధికారిగా వడ్లూరి అనూష మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఆదేశాలతో ఆలయానికి పెంబట్ల కోనాపూర్ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ఈ వో అనూషకు ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్, కార్యనిర్వహణాధికారులు వేణుగోపాల్, విక్రమ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారిణి వాహిని

మల్లాపూర్, నవంబర్ 7: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి వాహిని మాట్లాడుతూ, క్యాన్సర్ బారినపడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఎట్టి పరిస్థితుల్లో అధైర్యపడవద్దని సూచించారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

నోట్‌బుక్స్, పలకల పంపిణీ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 7: వేములకుర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఉమ్మడి జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ కార్యదర్శి డాక్టర్ పెంట లింబాద్రి 20 మంది విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ లోక సరిత, నాయకులు మాట్ల రవి తేజ, కొత్తురు గంగాధర్, రెడ్డవేన లక్ష్మీనర్సయ్య, ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

1.50 కిలోల గంజాయి పట్టివేత

పట్టుకున్న గంజాయి, నిందితుడిని చూపుతున్న సీఐ

రాయికల్, నవంబర్ 7: రాయికల్ శివారులో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ఎస్ఐ అజయ్ తన సిబ్బందితో మంగళవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన మెస్రం నాగనాథ్ అనే వ్యక్తిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద నుండి 1.50 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్ తెలిపారు. సీఐ ఆరిఫ్ అలీ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం, ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన మోస్రం నాగనాథ్ అనే వ్యక్తి కొద్ది కాలంగా రాయికల్ పట్టణంతోపాటు కుమ్మరిపల్లి, ఇటిక్యాల, రామాజీపేట గ్రామాల్లోని యువకులకు గంజాయిని విక్రయిస్తునాడు. కాగా మంగళవారం ఉదయం రాయికల్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పందంగా కనిపించిన నాగనాథ్‌ను అరెస్టు చేయగా అతడి వద్ద నుంచి సుమారు రూ.37,500 విలువైన 1.50 కిలోల గంజాయి, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. గంజాయి తరలిస్తున్న నాగనాథ్‌ను చాక చక్యంగా పట్టుకున్న కానిస్టేబుళ్లు అశోక్, రామకృష్ణను సీఐ అభినందించారు.

కోరుట్ల: బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ యువకులతో డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

బీఆర్ఎస్‌లో చేరిన మహిళలతో సంజయ్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

బీఆర్ఎస్‌లో చేరికల వెల్లువ

మెట్‌పల్లి : పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల, నవంబర్ 7: పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమక్షంలో సుమారు 200 మంది మైనార్టీ యువకులు పార్టీలో చేరారు. వీరికి సంజయ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గెలుపు నకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, ఉపాధ్యక్షుడు అమేర్, కౌన్సిలర్లు సజ్జు, జిందం లక్ష్మీనారాయణ, నాయకులు సంద శ్రీపతి, ఎండీ అతిక్, సనావొద్దీన్, జాల వినోద్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, నవంబర్ 7: పట్టణంలోని రాయల్ యూత్ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో 50 మంది యువకులు గులాబీ తీర్థం తీసుకున్నారు. కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని, ప్రతిపక్షాల మాటలు విని ఆగం కావద్దని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకూ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ నాయకులు షేక్ నవాబ్, అలీం, ముంజ సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోమటికొండాపూర్ గ్రామానికి చెందిన 30 మంది మహిళలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల శ్రీనివాస్, ఎంపీటీసీ జలేశ్, మాజీ సర్పంచ్ బన్న పెద్దులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మధు, నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి తల్లి కల్వకుంట్ల సరోజన

కోరుట్ల రూరల్ : నాగులపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

యువనేత సంజయ్‌నే గెలిపించుకుందాం

కోరుట్ల బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల యువకుడు, ఉత్సాహ వంతుడని, కారు గుర్తుకు ఓటేసి సంజయ్‌ను గెలిపించుకుందామని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు మ్యానిఫెస్టోను అందించి ఓటు అభ్యర్థించారు. సంజయ్ ఎమ్మెల్యేగా గెలువక ముందే అనే సేవా కార్యక్రమాలు చేపట్టారని, ప్రజలకు సేవ చేసే నేతకు మద్దతివ్వాలని సూచించారు. ప్రతిపక్షాల మాయమాటలను ప్రజలు నమ్మవద్దని, బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు.

కోరుట్ల: ఓటు అభ్యర్థిస్తున్న సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి

ఇబ్రహీంపట్నం : డబ్బా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్: పాతదాంరాజ్‌పల్లిలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు